

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం | నవంబర్ 02,2023 | www.navatelangana.com

అధికారమిస్తే అందలం ఎక్కిస్తాం



- నేటికీ పల్లెర్లు మొలుస్తున్నాయి..
- వలసలు సాగుతున్నాయి
- తెలంగాణ రాష్ట్రంలో కానరాని పరిశ్రమలు
- ఎనుముల రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు తెలంగాణ







అధికారమిస్తే అందలం ఎక్కిస్తామని ,తెలంగాణ రాష్ట్రం వచ్చి దశాబ్ద కాలం దాటిన నేటికీ పాలమూరు జిల్లాలో వలసలు సాగుతున్నాయి పంట పొలాల్లో పల్లెర్లు మొలుస్తున్నాయని పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయభేరి సభను కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన బిఎస్ఎన్ఎల్ మైదాన ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో ఉత్తమ రాజకీయ చైతన్యం కలిగిన పౌరులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రాంతం నుండి ఎంపీగా గెలిచి పార్లమెంటుకు వెళ్లిన సూదిని జైపాల్ రెడ్డి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును తీసుకోవడం ఈ ప్రాంతానికే గౌరవప్రదమన్నారు. నేను నల్లమల ప్రాంతమైన మారుమూల కొండారెడ్డిపల్లి లో పుట్టి జెడ్పిటిసిగా రాజకీయ జీవితం ప్రారంభించి ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా ఎంపీగా పంపిన రాజకీయ చరిత్ర ఈ ప్రజలకు ఉందన్నారు. ద్యాప గోపాల్ రెడ్డి సైతం ఈ ప్రాంతంలో ఉత్తమ రాజకీయాలు చేసిన వారన్నారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
-కల్వకుర్తి టౌన్

మిగతా 2లో...

ఎన్నికల ప్రక్రియపై నమ్మకాన్ని నిలబెట్టాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ -వనపర్తి

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకం, ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులదే కీలక పాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుధవారం ఉదయం నుండి వనపర్తి పట్టణంలోనీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పి.ఒలకు, ఎ.పిఓ లకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ పై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడానికి ఎన్నికలు నిస్వార్థంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడం ఎంతో అవసరమని సూచించారు. ఎన్నికలలో ముఖ్యంగా ఓటరు జాబితా, ఈవీఎం ఓటింగ్ మెషిన్లు, ఎన్నికల అధికారులు ముఖ్యమైన అంశాలనీ అన్నారు.పిఓ,ఏపిఓ లకు ఎన్నికల నిర్వహణ కు కావలసిన సంపూర్ణమైన శిక్షణా అందిస్తున్నామని, ప్రిసైడింగ్ ఆఫీసర్ అన్ని నిబంధనలు తెలుసుకొని ఎన్నికల నిర్వహణాలో ఏ చిన్న తప్పు లేకుండా బాధ్యతయుతంగా నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పిఓ,ఏపిఓ లు ఆ పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు నిర్వహించే పూర్తి అధికారం కలిగి ఉంటారని, తనపై తనకు ఒక గట్టి నమ్మకం, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనీ, ప్రజలు ఎన్నికలపై విశ్వాసాన్ని నిలబెట్టాలనే సంకల్పంతో పనిచేయాల్సి ఉంటుందని ఉద్బోధించారు. చిన్న తప్పు జరిగినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. అందుకే ఎన్నికల నియమావళి, నిబంధనలు బాగా ఆకళింపు చేసుకోవాలని, అణువంత అనుమానం ఉన్న శిక్షణ ద్వారా నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.బుదవారం ఉదయం నుండి బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 410 మంది ,మధ్యాహ్నం 500 మంది పి.ఒ.ఎ.పి.ఒ లకు మాస్టర్ ట్రైనర్ ల ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్శనలో జాకీర్ హుస్సేన్ నోడల్ అధికారి ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్, సుషితా నోడల్ అధికారి ఈవీఎం మేనేజ్మెంట్, అధికారులు మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

3న మార్చ్ టూ పార్లమెంట్

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ ,రవికుమార్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు కోసం నవంబర్ 3 న మార్చ్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగ ఉపాధ్యాయులందరూ జయప్రదం చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, కాన్ఫడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవెర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ల, ఆధ్వర్యంలో నవంబర్ 3న మార్చ్ టూ పార్లమెంట్ ను జయప్రదం చేయాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా ఉద్యోగుల పాలిట శాపంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని మరియు ఉమ్మడి జాబితాలో ఉండాల్సిన విద్యను నూతన జాతీయ విద్యావిధానం పేరిట కేంద్రం చేతిలో కేంద్రీకరణ, కార్పొరేటీకరణ, మతీకరణ కావడాన్ని వ్యతిరేకిస్తూ జరిగే చలో పార్లమెంట్ కార్యక్రమంలో దేశం నలుమూలల నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ లు పాల్గొంటున్నారని అదేవిధంగా మన జిల్లా నుండి కూడా



పాల్గొంటుంన్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. కిష్టయ్య, శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. నర్సిములు, జిల్లా కోశాధికారి వి. భాస్కర్, జిల్లా కార్యదర్శులు మన్యం, కనకమ్మ, అజయ్, హేమంత్ కుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతు కంట నీరు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం రాయిచెడు గ్రామ పరిధిలో వ్యవసాయ కౌలు రైతు మూడవవత్ లక్ష్మణ్ నాయక్, మత్రియ్య చేదురు బావి తండా వాసి గత రెండు సంవత్సరాలుగా రాయిచెడు గ్రామంలో 10 ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయ సాగు చేస్తున్నారు. రోజువారి రీత్యా మంగళవారం సాయంత్రం పశువులకు నీళ్లు తాపి వ్యవసాయ పొలంలో రోజువారీగా పత్తి చెట్టుకు కట్టేసిన ఆవు బుధవారం ఉదయం రైతు రోజు మాదిరిగా వచ్చేసరికి తప్పించుకొని విద్యుత్ ఘాతంకానికి గురై మృతి వాత పడ్డట్టు రైతు తెలిపారు. ఆవు విలువ 60 వేల రూపాయలు ఉంటుందని వేడుకుంటున్నాడు. ప్రభుత్వం, పాలకులు, ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నాడు.



c m y k

నవతెలంగాణ 2
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం | నవంబర్ 2,2023 | www.navatelangana.com

అయోమయంలో గృహలక్ష్మి లబ్ధిదారులు

నవతెలంగాణ రాజాపూర్



రాజాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో గృహలక్ష్మి లబ్ధిదారులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రొసిడింగ్ పేపర్లు తీసుకున్నవారు వెంబడే గ్రౌండింగ్ వర్క్ చేసుకోవాలని చెప్పిన వెంబడే కొంతమంది రా మెటీరియల్ తెచ్చుకున్నారు. తరువాత చెప్పిన వాళ్లే మాయమయ్యారు. ఎందుకంటే ఎన్నికల కోడ్ కంటే ముందు మంజూరైన గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పేపర్లు ఇచ్చి నెలరోజుల అవుతున్న ఉలుకు పలుకు లేదన్నారు. పంచాయతీ కార్యదర్శుల నుండి ఎంపీడీవో వరకు ఎవరిని అడిగినా మాకు తెలియదు పైనుంచి ఎటువంటి సందేహము రాలేదు అంటున్నారు. ఎలక్షన్ తర్వాతనే అని మరికొందరు అంటున్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు ఇంటికొచ్చి గృహలక్ష్మికి ఇచ్చే 3 లక్షలు వేటికి సరిపోవని మా పార్టీకి ఓటేసి గెలిపిస్తే ప్రతి లబ్ధిదారులకు 5 లక్షలు ఇస్తామని హామిలు ఇస్తున్నారు. ఏమి చేయాలో తెలియట్లేదు అని ఆందోళన చెందుతున్నారు.

అధికారమిస్తే అందలం ఎక్కిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

గెలుపే లక్ష్యంగా కల్వకుర్తి టికెట్ ను త్యాగం చేసి కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఇచ్చిన ఏఐసిసి నాయకులు వంశీచంద్ రెడ్డి అభినందనీయులని గుర్తు చేశారు. మరో నాయకులు ప్రముఖ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సైతం ప్రత్యేక అవసరాల రీత్యా టికెట్ పై రాజీ పడడం అభినందనీయమన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి బీఆర్ ఎస్ నుండి 14 మంది ఎమ్మెల్యేలు గెలిచినా చేసింది శూన్యమన్నారు. సుంకిల్ల కూలిపోతుంటే కాళేశ్వరం కదిలిపోతుంటే ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు కాళేశ్వరం అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జూరాల నాగార్జునసాగర్ శ్రీ రామ్ సాగర్ శ్రీశైలం వంటి ప్రాజెక్టులు కట్టి దశాబ్దాల కాలమైన నేటికీ చెక్కుచెదర లేదన్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలుగా అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి పూచిక పుల్ల కూడా పని చేయక పోవడం ఈ ప్రాంత వెనుకబాటుకు కారణమన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే కంటే పై స్థాయిలో ఉన్న నేను ఈ ప్రాంతంలో ఏ అభివృద్ధికి అయినాఎమ్మెల్యే అనుమతులు లేకుండా చేయకూడదని నిబంధన పెట్టడం దారుణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల పట్ల ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరానని గుర్తు చేశారు. పది సంవత్సరాలు అయినా కేఎల్ఐ పాలమూరు రంగారెడ్డి పూర్తిచేయడానికి సమయం సరిపోలేదా అని ప్రశ్నించాలి. స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నిద్రావస్థలో ఉన్నాడని ఆయనకు అభివృద్ధి చేయడం చేతకాదని మండిపడ్డారు. విద్య వైద్య రంగాలలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఎమ్మెల్యేకు ఏమాత్రం పట్టడం లేదని ఆయన విమర్శిం చారు. అందుకే కల్వకుర్తి అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. సభకు ఏఐసిసి నాయకులు వంశీచంద్రెడ్డి బట్టి విక్రమార్క ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మానిక్ రావ్ తక్రే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డిసిసి అధ్యక్షులు వంశీకృష్ణ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బాలాజీ సింగ్ ఠాగూర్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం రావాలంటే కాంగ్రెస్ ద్వారానే సాధ్యం : కౌన్సిలర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యత, స్వాత్యంత్రం లేదని, బీ ఆర్ ఎస్ పార్టీ నియమాలకు కట్టుబడి పనిచేసిన స్థానిక మంత్రి అరాచకం తట్టుకోలేక, కాంగ్రెస్ ప్రజా ప్రయోజక పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింద అని మహబూబ్ నగర్ బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం కొల్లాపూర్ లో జరిగిన రాహుల్ గాంధీ ప్రజా ఆశీర్వాద సభలో ఆనంద్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కౌన్సిలర్ లతాశ్రీ, వ్యాపారవేత్త కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరేందర్ రాజు, మాజీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనిత, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ వారికి ఘన స్వాగతం పలికి



జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలనుండి తాను బీఆర్ఎస్ లలో ఉన్నానని, పార్టీకి విధే యుడిగా పనిచేశానని తెలిపారు. తెలుగు యువత అధ్యక్షుడిగా, కౌన్సిలర్ గా, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఉంటూ పార్టీ కి వన్నెతెచ్చానని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న అరాచకాలను చూడలేక మనసు చంపుకొని పార్టీ మారానని ఆ పార్టీలో ప్రజాప్రతినిధులకు విలువలు లేవని,అడుగడుగునా మంత్రి అరాచకం, దౌర్జన్యం ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక మంత్రి పార్టీ లో ఎవ్వరికీ విలువ ఇవ్వడం లేదని,వార్డుల్లో ఏ చిన్న ప్రారంభం జరిగిన తానే వస్తే ఇక మేమెందుకు అని ప్రశ్నించారు.ప్రజలకు చెప్పలేని ఎన్నో ఇబ్బందులు మంత్రి ద్వారా అనుభవించానని వాపోయారు. ఎన్నో సంవత్సరాలనుండి రాజకీయాలు చూస్తున్న కానీ ఇలాంటి నియంతను చూడలేదని, తనతో పాటు చాలామంది సీనియర్ నాయకులు అయోమయ స్థితిలో ఉన్నారని త్వరలోనే వారందరూ కూడా పార్టీ మారే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు నచ్చి మహబూబ్ నగర్ లో అభివృద్ధి, ప్రజాస్వామ్యం రావాలంటే కాంగ్రెస్ ద్వారానే సాధ్యం అని మంచి రోజులు ఆశించి కాంగ్రెస్ లోకి వచ్చానని ఆనంద్ గౌడ్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎంతో సౌమ్యులు, అందరివాడని అలాంటి నేతను గెలిపించి మహబూబ్ నగర్ కు స్వాత్యంత్రం తేవడానికి కృషి చేస్తా అన్నారు.ఈ సమావేశంలో లక్ష్మణ్ యాదవ్ సాయిబాబా, జె చంద్రశేఖర్ యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయండి..

నవతెలంగాణ- బాలానగర్

రేపటి బతుకుదెరువు మీది కాబట్టి అల్లాట ప్పాగా, ఆషామాషీగా ఓటు వేయకండి. ఆలోచించి ఓటు వేయండి... అదే మన తలరాతను, మన భవిష్యత్తును నిర్ణయిస్తదని... బ్రతుకులు బాగుప డాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తిరిగి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం..రాజాపూర్ మండలం జడ్చర్ల నియోజకవర్గం రంగారెడ్డిగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనురుదిరెడ్డి గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అభిమన్యు రెడ్డి పాల్గొని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రజలు ఎన్నికల ఒరవడిలో కొట్టుకొని పోవద్దని సూచించారు. ప్రజలు గెలిచేదే నిజమైన ఎన్నిక అని, అప్పుడే పాలకులు ప్రజలకు మంచి పనులు చేస్తారని అన్నారు. రాజాపూర్ సమన్వయ కమిటీ కన్వీనర్ ఏ నరసింహులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ది కుటుంబ పాలన రాజకీయం : మంత్రి

మహబూబ్ నగర్: నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ... వీరంతా ఒక్కటే కుటుంబమా. పార్టీ అని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తో కలిసి మంత్రి విశ్రీనివాస్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తుందని అంటున్న రాహుల్ గాంధీ... రాజకీయ చరిత్ర ఏంటి... ఆయన రాజకీయాల్లోకి ఏ అర్హతతో వచ్చాడని మంత్రి ప్రశ్నించారు. తాత ముత్తాతల నుంచి రాజకీయ వాంసత్వం మీకు ఉంటే ఉద్యమంలో కష్టపడి రాజకీ యాల్లోకి వచ్చిన కెసిఆర్, కేటీఆర్ కుటుంబాన్ని విమర్శించే అర్హత రాహుల్ కి లేదన్నారు. రాసిచ్చిన స్క్రిప్టు చదివే రాహుల్ ఒకసారి ఈ ప్రాంతంపై అవగాహన పెంచుకున్న తర్వాత మాట్లాడితే ఆయనకు మంచి దన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ అధిష్టానం కానీ ప్రజలుండే గల్లీనే బీఆర్ఎస్ పార్టీకి అధిష్టానమని మంత్రి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రాజేశ్వర్గౌడ్ గంజి ఎంకన్న తదితరులు పాల్గొన్నారు.

శ్యామలకు రాష్ట్ర స్థాయి కమాండేషన్ పత్రం అందజేత

మహబూబ్ నగర్ : రాష్ట్రస్థాయి కమాండేషన్ పత్రంను సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ సంగీత ఉపాధ్యాయులు శ్యామల అందుకున్నారు. ఆమెను సోషల్ వెల్ఫేర్ గురుకుల అధికారుల అభినందనల తెలిపారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురు కుల ఆర్ట్ క్రాఫ్ట్ మ్యూజిక్ ఉపాధ్యాయుల రాష్ట్రస్థాయి వర్క్ షాప్ బుధవారం హైదరాబాద్ నగరంలోని మల్కాజ్గిరి సాంఘిక సంక్షేమ గురుకుల ఫైన్ ఆర్ట్స్ విద్యాలయంలో జరిగింది.ఈ రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయుల వర్క్ షాప్ లో మహబూబ్ నగర్ జిల్లా పరిది లోని నంచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సంగీత ఉపాధ్యాయురాలు శ్యామల సేవలను గుర్తించి సాంఘిక సంక్షేమ గురుకులాల సొసైటీ సెక్రెటరీ నవీన్ నికోలస్ ఐఏఎస్,మరియు అడిషనల్ సెక్రటరీ హనుమంతు నాయక్ కమాండేషన్ ప్రశంస పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సెక్రటరీ శారద, జాయింట్ సెక్రటరీ వెంకటలక్ష్మి, జార్జ్ వర్కే, రీజినల్స్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెలో చేరికలు

హన్వాడ : ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మునిమోక్షం కిస్తంపల్లి ఎనమిది తండలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో వివిధ పార్టీల కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు ఎన్నో సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపించాలని అన్నారుఈ కార్యక్రమంలో మండల నాయకులు యాదయ్య యాదవ్ వెంకటయ్య లక్ష్మణ్ యాదవ్ రెడ్డి కృష్ణయ్య శ్రీశైలం రాజు నాయక్ వీ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

వీపనగండ్ల ఎంపీఓగా శ్రీనివాసరావు

వీపనగండ్ల : మండల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీఓగా జి శ్రీనివాసరావు బుధవారం కార్యాలయంలో బాధ్యతల చేపట్టారు. మహేశ్వరం మండలం నుంచి బదిలీపై వీపనగండ్ల కు వచ్చారు. మండల కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

గల్లి గల్లిలో టీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

బాలానగర్ : జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా బాలానగర్ మండల కేంద్రంలో బుధవారం గల్లి గల్లి లో బాలానగర్ జడ్పిటిసి జరుపుల కళ్యాణి ఇంటింట ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపడుతున్నటువంటి పలు అభివృద్ధి పనులు ప్రజలకు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకుంటూ మళ్లీ జడ్చర్ల శాసనసభ్యులు కారు గుర్తుకే ఓటేసి గెలిపించాల్సిందిగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆమె వెంట జిల్లా గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్. మండల పార్టీ అధ్యక్షుడు ఎంపీ శ్రీనివాసరావు. మహిళా సంఘం అధ్యక్షురాలు పలువురు మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు.

పేదిఇంటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల్ గ్రామానికి చెందిన సలీమ్ కూతురు సయాభ బేగం (20) వివాహం ఈ నెల 6వ తేదీన ఉందని విషయం తెలిసిన శ్రీధర్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు కలసి వివాహ ఖర్చుల కోసం 11000/ రూపాయలు శ్రీధర్ వారి చేతుల మీదగా బుధవారం అందించారు.ఈ కార్యక్రమంలో యువ నేత ఆవుల నరేందర్,వార్డ్ నెంబర్ సి.శేఖర్,వార్డ్ నెంబర్ లింగం యాదవ్,సాయిధర్ గౌడ్ జైపాల్,షబ్బీర్,కొత్తపల్లి శివకుమార్,వాహేద్, కృష్ణ, ఫెరోజ్, నరేష్, యాదయ్య, శివకుమార్,వెంకటేష్,నరేష్,యాదయ్య,రంగయ్య ఉన్నారు.

IN THE COURT OF THE IV ADJ.IV ADDL.MSJ-CUM-1-ADDL.FAMILY COURT
LB NAGAR - RANGAREDDY DISTRICT
O.S.NO.96/2023

Between :
KOTHOLLA ANJAIAH ....Plaintiffs
AND
GUPTHA FARMS & OTHERS .....Defendants

Notice of Suit summons to Defendant

BUDIDHI SUJATHA W/o. Late SRINU, R/o. H.NO.2-11, Pomal pally Village, Nawabpet Mandal, Mahabubnagar District.

The Defendant No.10, may please take notice that the Civil Suit Bearing O.S.No.96/2023 Stands posted on the file of the Hon'ble THE IV ADJ.IV Addl.MSJ-CUM-1-Addl. Family Court, LB Nagar - Rangareddy District. on 04/12/2023 at 10.30 A.M. for your appearance in person or through Counsel failing which the matter shall proceed Ex-parte.

//BY COURT ORDER//
GOUNDLA VENKAT
VOGGU BALAPRASAD
E.RAJANARASIMHA
COUNCIL OF ADVOCATES
Shadnagar, Rangareddy Dist.
Cell No. 9951066998, 9000949170

మహారాజశ్రీ III వ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జి, మహబూబ్ నగర్ గారి కోర్టు
E.P.No. 139 OF 2022
IN
ARB.Case No. 2015 OF 2020

Between;
శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్,మహబూబ్‌నగర్ శాఖ.GPAహోల్డర్ ద్వారా ప్రతినిధి
... డిక్రీ హోల్డర్
AND
సాయన్న రపానీ & 2 ఇతరులు రెండవ తీర్పు రుణగ్రస్తులు నోటీసు
...తీర్పు రుణగ్రస్తులు

పై డిక్రీ హెూల్డర్ అయినా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనా న్స్ కంపెనీ లిమిటెడ్, మహబూబ్‌నగర్ శాఖ. **GPA** హోల్డర్ ద్వారా ప్రతినిధి కేసు నెం **E.P.No. 139 OF 2022** నందు ఆర్డర్ **U/O XXI Rule 43 C.P.C & U/O XXI Rule 64 & 66 C.P.C** దావా,పై డిక్రీ హోల్డర్ కోర్టు యందు దాఖలు చేసి యున్నారు.ఇందులో రెండవ తీర్పు రుణగ్రస్తులు అ యిన అనంతమ్మ వడ్డే @ ఇ అనంతమ్మ **W/o** రాము లు,వయస్సు 55 సంవత్సరాలు,**Occ**;వ్యాపారం, **R/o H.No.**2-95,కోట కెదిర(V),మహబూబ్‌నగ ర్,మీకు కోర్టుద్వారా నోటీసులు పంపిన చేరడంలేదు కావున రెండవ తీర్పు రుణగ్రస్తులు అయిన మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టు 06-11-2023 ఉ.10:30 నిమి.హాజరై తెలుపు కొనవలయున,లేని యెడల మీపరోక్షమున విచారించి తీర్మానించబడును

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
SATISH KUMAR KULKARNI
ADVOCATE
Counsel For Shriram Finance Company Ltd.,

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుందాం : చిట్టెం సుచరిత



క్రిష్ణా : మక్తల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుందాం అని చిట్టెం సుచరిత అన్నారు. బుధవారం మండలకేంద్రంలో మక్తల్ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి , ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి సతీమణి చిట్టెం సుచరిత మండలంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. మొదటిగా క్షిరా లింగేశ్వరస్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికి బీ ఆర్ఎస్ మేనిఫెస్టోను అందిస్తూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమా నులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుల రాజకీయాలు తగదు

- ఉలిగేపల్లి సర్పంచ్ చిన్నరాముడు



మల్దకల్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల రాజకీయాలు చేయడం తగదని మండలంలోని ఉలిగేపల్లి సర్పంచ్ చిన్న రాముడు అన్నారు. కాంగ్రెస్ నాయకులు తనకు బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పారంటూ బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒత్తిడీ చేసి రాత్రికి రాత్రి కండువాలు వేయడం సిగ్గుచేటని అన్నారు. నేను మొదటి నుండి బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాత్రి 10 గంటలప్రాంతంలో ఇంటికి వచ్చి బలవంతంగా కాంగ్రెస్ కండువా కప్పీ ఫోటోలు దింపి ప్రచారం చేస్తున్నారని అన్నారు. మనమంతా ఒకే సామాజిక వర్గానికి చెందిన వాళ్లం కురువ సామాజిక వర్గానికి చెందిన వాళ్లమని, ఒకే పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని బలవంతం చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పినట్లు తెలిపారు. నేను ఇప్పటి వరకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వెంటే ఉంటానని, ఆయన గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. బలవంతంగా ఎవరిని కూడా మీరు తీసుకెళ్లకండి, ఊర్లల్లో గొడవలు సృష్టించేలా చేయకండి అంటూ విజ్ఞప్తి చేశారు. కులాలు ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయా? ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడినందుకు మీ స్వార్థం కోసం గ్రామాలలో తిరుగుతూ కుల రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు. ఎవరి ఇష్టప్రకారం ఆ పార్టీలో చేరుతారని, బలవంతంగా కండువాలు కప్పకండని సూచించారు. అనంతరం సర్పంచ్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో బీఆర్ఎస్ కండువా వేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యం రెడ్డి , విక్రమ్ సింహారెడ్డి, అజమ్ తదితరులు పాల్గొన్నారు.

దాడీకి పాల్పడిన వారిపై .. చర్యలు తీసుకోవాలి



నారాయణపేటటౌన్ : ఎన్నికల ప్రచారంలో ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ పై హత్య యత్నానికి పాల్పడిన వ్యక్తిపై, ఆయనకు సహకరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకో వాలని కోరుతూ బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టడ్, హరీశ్వర్ రెడ్డి, ఫిరోజ్‌లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రం సమర్పించారు.

నర్సరీ పనుల పరిశీలన

ఊట్కూర్ : మండలంలోని పెద్దజట్రం గ్రామంలో చేపడ్తున్న నూతన నర్సరీ పనులను బుధవారం ఎంపీడీవో రమేష్ కుమార్ పరిశీలించారు.పనులను పరిశీలించి కూలీలకు పలు సూచనలు, సలహాలు చేశారు . ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి , కూలీలు తదితరులు పాల్గొన్నారు.



సమస్యల వెల్లువ



ఉండవల్లి : మనవపాడు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ సోమనగౌడ్ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.మండలంలో నెలకొన్న పలు సమస్యలపై ఎంపీటీసీ రోషన్న, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆత్మైనా రెడ్డి నిలదీశారు. విద్యుత్ లోఓల్టేజీ కారణంగా ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోతున్నాయి. గ్రామాల్లో పశు సంపద కొరవడిందని పరిరక్షించాల్సిన డాక్టర్లు అందుబాటు లేకపోవడంతో అనారోగ్యాల బారిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా మారాయని, దీంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పనులను తొందరగా చేయించాలని అధికారులను కోరారు. టెండర్లకు ఎవరూ రావడంలేదని, దీంతో పనులు జరగడం లేదని ఆర్ అండ్ బీ అధికారి మహేష్ .తెలిపారు. గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శిల పాత్ర కీలకంగా ఉంటుందని, గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామానికి వచ్చినప్పుడు గ్రామ పంచాయతీలో కూర్చోకుండా గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకమైతే సమస్యలు తెలుస్తాయని ఎంపీటీసీలు, సర్పంచులు పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రతి సమస్యపై గ్రామ కార్యదర్శికి అవగాహన ఉండాలని సూచించారు. మండల సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సామర్థ్యాలపై ఈ నెల 3న పరీక్ష నిర్వహిస్తున్నట్లు 3 6 9 తరగతుల విద్యార్థులకు శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా పరీక్షను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు, తహసీల్దార్ జుబేరు , మండలశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికల జోరు



నారాయణపేట టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డ్ మెంబర్, బీసీ కాలనీకి చెందిన దాదాపు 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో మాజీ డీసీసీ అధ్యక్షులు, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కుంభం శివ కుమార్ రెడ్డి వారికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోయిలకొండ మండలంలోని మనికొండ గ్రామ ఎంపీటీసీ సభ్యులు మీసాల సతీష్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దండు నాగరాజ్‌లతో పాటు దాదాపు 150 మంది బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కే. శివకుమార్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారికి పార్టీ లోకి ఆహ్వానించినట్లు సూచించారు. ఈ సందర్భంగా కే.శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 6 పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి వస్తున్నట్లు తెలిపారు. నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం ఫర్నిక రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.సుధాకర్, కే. హనుమంతు, కౌన్సిలర్ ఎండీ సలీం, బోయ శరణప్ప, బోయ రమేష్, వెంకటేష్, మేస్త్రి శ్యాం గోపాల్, సల్ల వెంకటేష్, నక్క వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేడు ఎన్నికల ఎక్స్పెండేచర్ అబ్జర్వర్ రాక

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రానికి ఎన్నికల ఎక్స్పెండేచర్ అబ్జర్వర్ గురువారం వస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్టాటిస్టిక్, వీవీటీ టీంలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీల సభలు, సమావేశాలకు సంబంధించి అనుమతుల కోసం ఎన్ని దరఖాస్తు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీవీటీ టీంలు ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రచారాలను చిత్రీకరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాల అనుమ తుల కోసం వివిధ రాజకీయ పార్టీల నుంచి 37 దరఖా స్తులు వచ్చాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో ఎస్డీసీ రాజేందర్‌గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాధికారికి వినతి

నారాయణపేటటౌన్ : మార్చి 2023లో నిర్వహించిన 10వ తరగతి బోర్డ్ ఎగ్జామ్ పరీక్షల మూల్యాంకనంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రావలసిన రెమ్యూనరేషన్, డీఏ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీకి బుధవారం వినతిపత్రం అందజేశారు. వారు సొంత డబ్బులతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి వెళ్లి రోజు మొత్తం పేపరు మూల్యాంకనంలో పాల్గొన్నారని పేర్కొన్నారు.ఇప్పటి వరకు వారికి రావాల్సిన రవాణా, డీఎ, రేమ్యునరేషన్ ఇవ్వ డంలో ఆలస్యం చేయడం సరి కాదని, వెంటనే ఉపాధ్యా యులకు రావలసిన బకాయిలను చెల్లించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా విద్యాధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ అధ్యక్ష ,కార్యదర్శులు దేవేందర్, రెడ్డప్పలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీకి ఎంఐఎం నాయకుల మద్దతు



నారాయణపేటటౌన్ : నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డిని ఎంఐఎం మహబూబ్‌నగర్ కోఆర్డినేటర్ ఇన్‌చార్జి జబ్బర్ బిన్ సయీద్ , పేట వార్డ్ నెంబర్ 23 కౌన్సిలర్ మహమ్మద్ తఖీచాంద్, ఎంఐఎం నాయకులు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపాలని కోరారు. ఎంఐఎం నాయ కులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఘనంగా వాకిటి శ్రీహరి జన్మదినం



క్రిష్ణా : నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలను మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. క్షిరాలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధానకూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చే శారు.ఈ సందర్భంగా యూత్‌కాంగ్రెస్ మండల అధ్య క్షులు పల్లే సురేష్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలుపొందే విధంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పని చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీతో పాటు మేనిఫెస్టోను గడప గడపకు వెళ్లి వివరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధప్ప, ఎన్ఎస్‌యూఐ వలి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సబ్జార్ అలీ, వాకిటి బాబు, ఆసిఫ్, షారుక్, తిమ్మన్న, భీంసి మహేష్, సిద్దు, వీరేష్, సురేష్ నాయక్, వెంకటేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ అంధకారమే : ఎమ్మెల్యే

ఊరుకొండ : ఎన్నికల నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలకు పాల్పడుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విమర్శించారు. బుధవారం ఊరుకొండ మండలం మాదారం గ్రామంలోని ధ్యాప అల్వాల్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే తెలంగాణ పాల్పడుతుందని రాష్ట్రం అంధకారమయం అవు తుందని ఎమ్మెల్యే దుయ్య బట్టారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కల్లారా కనిపిస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గత 64 ఏళ్లుగా ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపించారని స్పష్టం చేశారు.విలేకరుల సమావేశంలో ఎంపీపీ రాధ జంగయ్య, వైసీపీ అరుణ్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, గిరి నాయక్, మండల ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు ఉన్నారు.

ప్రతి వాహనాన్ని తనిఖీలు చేయాలి

వనపర్తి : జిల్లాలోని ఎఫ్ ఎస్‌టి, ఎస్.ఎస్‌టి , వియస్‌టి బృందాలు జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వనపర్తి ఐడిఓసి లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కమిటీ, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లు, మరియు తనిఖీ బృందాలతో సమావేశమైన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్. జిల్లాలోని చెక్ పోస్ట్ ల వద్ద చేసే తనిఖీలలో ఎలాంటి అనుమానం వచ్చినా కూడా ప్రతి వాహనాన్ని తనిఖీలు చేయాలని తనిఖీలు చేసే సమయంలో వీడియో కవరేజ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చులు తదితర విషయాలకు ఈ బృందాలు దృష్టి సారించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు పక్కడ బందీగా అమలుకు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి బృందాలు కీలకమైనవని అన్నారు. జిల్లాలో ఎవరైనా 50 వేలకు మించిన మొత్తాన్ని ఎలాంటి ఆధారం లేకుండా తీసుకువెళ్తున్న పక్షంలో ఆ డబ్బులు వీడియో కవరేజ్ తో సిజ్ చేయాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకు అధికారులు నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతి రావు, ఆర్డీవో ఎస్.పద్మావతి, సి. హెచ్.వెంకటేశ్వర్లు నోడల్ అధికారి ఎక్స్పెండిచర్, మానిటరింగ్ కమిటీ, నోడల్ అధికారులు ఎఫ్ఎస్‌టి, ఎస్ ఎస్‌టి, విఎస్‌టి బృందాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే చేసే వారికే పట్టం కట్టండి : ఎమ్మెల్యే బీరం



వీపనగండ్ల : అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గంలో గత పాలకులు చేయలేని అభివృద్ధి తాను చేశానని అభివృద్ధి చేసే వారికి వచ్చే శాసనసభ ఎన్నికల్లో తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు పలు గ్రామాల నుంచి పలువురు పార్టీ కండువలు కప్పుకొని ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ వీపనగండ్ల ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, సర్పంచులు రఘునాథ్ రెడ్డి, ఎద్దుల అరుణ సురేందర్ రెడ్డి విజయ్ కుమార్, రామేశ్వర రావు, అంజయ్య నాయక్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చా పల సాయిబాబా గోపాల్ దీన్నే ఉపసర్పంచ్ కురుమయ్య మండల నాయకులు వేణుమాధవ్ రెడ్డి, ఎద్దుల సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కోటిరెడ్డి, ఎండి సర్దార్, లోకా రెడ్డి, సాయిరాం ,తేజ రెడ్డి, ఎత్తం, బాలస్వామి, జె, నారాయణ, కరుణాకర్ రెడ్డి, వంగూరు భాస్కర్ రెడ్డి, ఏ టూరి కురుమయ్య, మహేశ్వర్ రెడ్డి ,సురేష్ రెడ్డి ,శేఖర్, బుచ్చన్న లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

అలంపూర్‌లో గెలుపు ఎవరిదో?

- టీఆర్ఎస్ కు గడ్డు కాలమే
- 11 సార్లు విజయం సాధించిన కాంగ్రెస్
- జనతా ఒకసారి, టీడీపీ మూడుసార్లు, బీజేపీ రెండు సార్లు
- అబ్రహం బీఫామ పై తొలగని సందిగ్ధత
- ఎస్సీ రెండు నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ గట్టి పోటీ



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఈసారి పోటీ రసవతరంగ మారనుంది. ఇక్కడ నుండి 11 సార్లు విజయం సాధించిన కాంగ్రెస్ 12వసారి గెలుపుకై ఆరాటపడుతోంది. 2023లో గెలిచిన టిఆర్ఎస్ ఈసారి పోటీలో వెనకబడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో గెలిచిన మల్లెపూల అబ్రహం కు టికెట్ ఖరారు చేసి బీఫా మాత్రం ఇవ్వలేదు. ఇక్కడి నుండి టిఆర్ఎస్ తరపున విజయుడు పోటీపడే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుంది. ఒకవేళ అబ్రహం కాకడా విజయునికి అవకాశమిస్తే బిఆర్ఎస్ కు ఏ మేరకు సహకరిస్తారో చూడాలి.

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రిజర్వుడు నియోజకవర్గంలో టీఆర్ఎస్ అభ్యర్దిగా పోటీచేసిన మల్లెపోగు అబ్రహం గెలుపొందారు.2009లో కాంగ్రెస్ ఐ పక్షాన ఒకసారి గెలిచిన అబ్రహం 2018లో టిఆర్ఎస్‌లో చేరి పోటీచేసి విజయం సాదించారు. ఇక్కడ సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న కాంగ్రెస్ ఐ అభ్యర్ది సంపత్‌కుమార్ ఓటమి చెందారు. తెలంగాణ అసెంబ్లీ నుంచి సంపత్‌ను అనుచిత ప్రవర్తన పేరుతో బహిష్కరించడం వివాదం అయింది. ఆ సానుభూతి కూడా ఆయనకు పనిచేయలేదు. అబ్రహం 44670 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు.అబ్రహంకు 102105 ఓట్లు రాగా, సంపత్ కుమార్‌కు 57426 ఓట్లు వచ్చాయి. ఇక్కడ ఎస్.ఎఫ్.బి తరపున పోటీచేసిన హరిజన అబ్రహంకు 6800 ఓట్లు వచ్చాయి. శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అలంపూర్ నియోజకవర్గం రిజర్వుడు కేటగిరిలోకి వెళ్ళింది. ఆ తర్వాత రెండుసార్లు కాంగ్రెస్ ఐ పార్టీ, ఒకసారి టిఆర్ఎస్ గెలిచాయి. 2014లో కాంగ్రెస్ ఐ అభ్యర్ది సంపత్ కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్యే వి.ఎమ్.అబ్రహం ను 6730 ఓట్ల ఆధిక్యతతో ఓడించారు.అబ్రహం కాంగ్రెస్ ఐ నుంచి టిడిపిలోకి వెళ్లి పోటీచేశారు. ఇక్కడ 2014లో టీఆర్ఎస్ తరపున పోటీచేసిన మాజీ ఎమ్.పి మందా జగన్నాధం కుమారుడు శ్రీనాద్ ఓడిపోయారు. శ్రీనాద్‌కు 38136 ఓట్లు వచ్చాయి.కాగా 2014లో నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజక వర్గానికి



టిఆర్ఎస్ పక్షాన పోటీచేసిన మందా జగన్నాధం కూడా ఓడిపోవడం విశేషం. అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, కాంగ్రెస్‌ఐ కలిసి ఎనిమిది సార్లు, భారతీయ జనతాపార్టీ మూడుసార్లు, టిడిపి రెండుసార్లు, టిఆర్ఎస్ ఒకసారి, జనతా ఒకసారి గెలిచాయి. ఒక ఇండిపెండెంటు కూడా నెగ్గారు. బిజెపి నేత రావుల రవీంద్రనాధరెడ్డి ఇక్కడ మూడుసార్లు గెలిచారు. రవీంద్రనాద్ రెడ్డి తదుపరి కాంగ్రెస్ ఐలో చేరినా, టిక్కెట్ రాకపోవడంతో తిరుగుబాటు అభ్యర్ధిగా దేవరకద్రలో పోటీచేసి ఓడిపోయారు. అలంపూర్‌లో రెండుసార్లు గెలిచిన టి. చంద్రశేఖర్ రెడ్డి, ఒకసారి గెలిచిన రజనీబాబులు సోదరులు.అలాగే రెండుసార్లు శాసనసభకు, మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికైన లక్ష్మీకాంతమ్మ కూడా వీరికి సోదరి అవుతారు. 1952లో ఇక్కడ గెలిచిన నాగన్న కల్వకుర్తి, అచ్చంపేట, షాద్‌నగర్‌లలో కలిపి నాలుగుసార్లు గెలిచారు. ఇక్కడ రెండుసార్లు గెలిచిన పి. పుల్లారెడ్డి, గద్వాలలో కూడా మరోసారి గెలిచారు. 2004లో గెలిచిన చల్లా వెంకట్రామిరెడ్డి, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి మనుమడు అవుతారు.

ఈయన తండ్రి రాంభూపాల్‌రెడ్డి మూడుసార్లు చట్టసభకు ఎన్నికయ్యారు. కాగా అలంపూర్ రిజర్వు కావడానికి ముందు తొమ్మిదిసార్లు రెడ్లు, నాలుగు సార్లు కమ్మ, ఒకసారి ఇతరులు ఎన్నికయ్యారు.

అబ్రహంకు అందని బిఫాం

సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం కు బీఫామ్ అందలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకేసారి 115 మందికి టికెట్ ఇచ్చి ఆ తర్వాత బీఫామ్ అందజేశారు. ఒక అలంపూర్ నియోజకవర్గ అభ్యర్ధి అబ్రహం కు మాత్రం ఇక్కడ ఇవ్వలేదు. ఇక్కడి నుండి విజయుడు అనే వ్యక్తికి టికెట్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విజయునికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి ఆశీస్సులు ఉన్నట్టు సమాచారం. ఒకవేళ అబ్రహంకు ఇక్కట్టు రాకపోతే కాంగ్రెస్ పార్టీకి ఏ మేరకు సహకరిస్తాడో మునుముందు తెలుస్తోంది.

ఊరూరా రాజకీయ కసరత్తు ?

- బూత్ స్థాయి ఓటర్ల పై అభ్యర్థుల నజర్.
- అభివృద్ధి సమస్యలే ప్రధానంగా వీడియోలు.
- ఓటర్లకు దగ్గర అవొచ్చని భావిస్తున్న క్యాండిడేట్లు



అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ అభ్యర్థులు టెన్షన్ పెరుగుతున్నది. ఆయా పార్టీల నేతలు శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. ఎలాగైనా విజయం సాధించి తీరాలని ఇప్పటి నుంచే కసరత్తు చేస్తున్నారు. ఎలక్షన్ల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు మొదలెట్టిన నేపథ్యంలో వారిలో మరింత ఉత్సాహం ఉరకలేస్తోంది. ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు ప్రధాన పార్టీలు ప్రణాళికలు రూపొందించుకుంటున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు ఇతర రాజకీయ పార్టీల నేతలు పల్లెల్లో వాలిపోతున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నిస్తున్నారు. దీంతో ఊరూరా పాలిటిక్స్ హీటెక్కుతున్నాయి.

నవ తెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల కేంద్రంలో గత కొద్ది రోజుల రాజకీయంగా పెను మార్పులు చోటు చేసుకుంటున్నట్లుగా సమాచారం. ఒక పార్టీ నుండి ఇంకొక పార్టీకి, ఇంకొక పార్టీ నుంచి మరొక పార్టీకి కార్యకర్తలు వలస వెళ్లడం అనేది నిదర్శనంగా చూపవచ్చు. నిన్నటికి నిన్న కొందరు కార్యకర్తలు ఒక పార్టీ నుంచి మరొక పార్టీకి (30) మంది దాకా వెళితే, మరొక పార్టీ నుంచి ఇంకొక పార్టీకి ఇంకో (30) మంది కార్యకర్తలు వెళ్లడం జరిగింది. దీనికి సంబంధించిన రుజువులు కూడా మనం పత్రికాపరంగా మరియు రేవెల్లి మండలంలో స్థానికంగా జరిగిన సంభాషణలు, సమూహ విశ్లేషణలను చూస్తే, వింటే అర్థమవుతుంది. తాము చేసిన అభివృద్ధిని గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం 9 సంవత్సరాలలో చేసి చూపించిన ఘనత మంత్రి నిరంజన్ రెడ్డి దేనని, రెడ్డి పనితీరుతో జిల్లాకు నూతన మెడికల్, ఇంజనీరింగ్, మత్స్య కళాశాలలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, వ్యవసాయానికి సాగునీటి, గ్రామీణ ప్రాంత రోడ్లు, పట్టణ ప్రాంతా రోడ్లు అభివృద్ధి చెందాయని అందుకు నిదర్శనం ప్రజల కండ్ల ముందే ఉందని చూపిస్తూ ముందుకు వెళుతున్నటువంటి బి.ఆర్.ఎస్ పార్టీ ఒక పక్క, అదే విధంగా ప్రతిపక్షంగా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మరొక ప్రక్క, ఎత్తులకు పై ఎత్తులను వేస్తూ ముందుకు సాగుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ తమ చేస్తున్న అభివృద్ధిని చూపిస్తూ ప్రజలకు విన్నవిస్తూ ఉంటే, అదే కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ చేయనటువంటి దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగులకు 3000 రూపాయలని, బీసీ బందు, గృహ లక్ష్మీ నిర్మాణాలు, 24 గంటల కరెంట్ అని ఇలా ఎన్నో కార్యక్రమాలు గాలికి వదిలేసినటువంటి పనులను చూపిస్తూ, వారు చేసినాము అని అభివృద్ధి చెప్పుకుంటున్నటువంటి పనుల విషయంలో ఉన్న అవకతవకలను ప్రజలకు వివరిస్తూ, వారి వారి పార్టీల బలాబలాలను పెంచుకోవడంలో నిమగ్నమై ఉన్నాయి. ఇందులో ఎంతమంది ఏ పార్టీ నుంచి ఏ పార్టీకి వెళ్లారో ఎవరికి అర్థం కాని విషయంగా ఉంది. ఇదే విధంగా కొనసాగితే ఎవరికి ఏ విధంగా ఎంతవరకు మెజార్టీ ఉంటుందో రేవల్లి మండలంలో చెప్పే పరిస్థితి ప్రస్తుతం అయితే లేదు. అందరూ కూడా తమకు తామే అని చెప్పుకుంటున్నప్పటికీ కూడా ప్రతి పార్టీలోనూ వ్యతిరేకత ఉంది అనేది నిజం. అది ఇప్పుడు బయటపడకపోయినా కూడా రాను రాను రోజుల్లో తప్పకుండా పడుతుంది అని విశ్వాసనీయ సమాచారం. ఒక పార్టీలో ఉన్నవాళ్లు ఆ పార్టీలో ఆ పార్టీపై వ్యతిరేకత ఉండి ఇంకొక పార్టీకి వెళుతున్నారు అనేది జగమెరిగిన సత్యం. ఈ విధంగా పోతే చివరికి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో నువ్వా నేనా అనే విధానంలో ఎలక్షన్స్ జరగడం ఖాయం. ఇక మీదట ఏ విధంగా ఎలాంటి సమీకరణాలు చోటు చేసుకుంటాయో, ఇప్పటివరకు జరిగిన విధంగా ఉంటాయా లేక ఏమైనా బుజ్జగింపులు జరిగి ఆగిపోతాయా వేచి చూడాలి. ఈ విషయాలన్నీ తెలిసింది నవతెలంగాణ పత్రిక చేపట్టిన సర్వే 83/100 ఆధారంగా మాత్రమే . కాలమే దీనికి సమాధానం చెబుతుంది.

కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ విజయవంతం



జనసంద్రంగా మారిన జడ్చర్ల

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణలో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందింది అన్నారు కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రజల సొమ్ముతో వారి కుటుంబానికి చెందినది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతి సొమ్ము మొత్తాన్ని ప్రజల ఖాతాలో వేస్తా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే పథకాన్ని అమలు చేస్తామన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే మొదటి అడుగు మహాలక్ష్మి అనే పథకం తోనే మొదలవుతుంది అన్నారు ఈ పథకం తో ప్రతి మహిళ బ్యాంక్ అకౌంట్లో ప్రతినెల 2500 రూపాయలు జమ చేయబడతాయి. తెలంగాణ రాష్ట్రం దొరల రాష్ట్రంగా మారిపోయింది ధరణి పేరుతో పేదల భూములను లాగేసుకున్నారు కేసీఆర్ కుటుంబం పథకాల పేరుతో, ప్రాజెక్టుల పేరుతో ఎంత అయితే అవినీతి చేశారో అంత డబ్బును తెలంగాణ ప్రజల అకౌంట్లో వేస్తామన్నారు. మోడీ ప్రభుత్వంలో గ్యాస్ సిలిండర్ ధర వెయ్యి రూపాయలు మన కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు



500 కే సిలిండర్ ఇవ్వడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ఈ దేశంలో సగానికి పైగా ఓ బీసీలు ఉన్నారు వారికి



సమన్యాయం జరగట్లేదు అన్నారు దేశ ఆర్థిక వ్యవస్థ నడిపిస్తున్నది ఓబీసీలే కానీ వారికి న్యాయం జరగట్లేదు కేవలం 90 మందితోనే దేశం నడుస్తుందని అంటున్నారు.. తెలంగాణలో బీజేపీ , బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయి. లేకపోతే తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన అవినీతి పైన ఐటీ కానీ ఈడి కానీ ఎందుకు దాడి చేయట్లేదు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో అధిక సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తుంది అన్నారు. జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, మాణిక్రావు టాక్రే,ఉత్తంకుమార్ రెడ్డి, వంశీచంద్ రెడ్డి, డాక్టర్ మల్లు రవి, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మరియు జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతాం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి తీరుతామని కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాలమూరు ప్రజా బేరి బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రజలను మోసం చేసేందుకు గ్రామాలలో తిరిగి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతగానితనం వల్ల కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి విషయంలో వెనుకబడిపోయిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే



నియోజకవర్గం లో విద్యా, వైద్యం, సాగునీరు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికీ ప్రతినెల 2500 వారి ఖాతాలో జమ చేస్తామని అన్నారు. అదేవిధంగా 200 లోపు యూనిట్లు వాడే వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని, 500 కే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తామని చెప్పారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని ఆయన అన్నారు. అధికార పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని, వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఏనాడూ ప్రజా సమస్యలు పట్టించుకోని నాయకులు నేడు ప్రజల వద్దకు వచ్చి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. రాహుల్ గాంధీ సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు ఊహించని రీతిలో హాజరు అయ్యారని ఆయన అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని మంచి మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీకి గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యులు వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సంజీవ్ యాదవ్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులుపాల్గొన్నారు.

వనపర్తి కోటపై గెలుపెవరిది ?

- వనపర్తి గడ్డను శాసించేది ఎవరు..?
- టీఆర్ఎస్,కాంగ్రెస్ మధ్యపోటీ



నవ తెలంగాణ -రేవల్లి

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థులు టెన్షన్ పెరుగుతున్నది. మొన్నటిదాకా ఒక లెక్క, ఇప్పుడు ఒక లెక్క. వనపర్తి కోటపై ఈసారి జెండా ఎగరేసే పార్టీ ఏదన్నది ఇంట్రస్టింగ్ గా మారింది. మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మొదటిసారి గెలిచి ముచ్చటగా రెండవసారి గెలవాలని బరిలో దిగారు. మరో పక్క కాంగ్రెస్ ఎలాగైనా సరే వనపర్తి గడ్డపైన జెండా ఎగరాయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఎలక్షన్ వచ్చిన ప్రతిసారి పాలిటిక్స్ ఎప్పుడు హాట్ గానే ఉంటు న్నాయి.గతంలో వనపర్తి నియోజక వర్గంలో కాంగ్రెస్ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చిన్నా రెడ్డి మంత్రిగాను పనిచేశారు. ఒకప్పుడు టిడిపి రావుల చంద్రశేఖర్ రెడ్డి, చిన్నారెడ్డి మధ్య నువ్వా నేనా అన్నట్లుగా పరిస్థితులు ఉండేవి, అయితే తెలంగాణ ఏర్పాటు తర్వాత లోకల్ పాలిటిక్స్ లో ఊహించని మార్పులు వచ్చాయి. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



టీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై 4,291 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఓడిపోయిన కూడా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇప్పటివరకు పార్టీని వీడకుండా టిఆర్ఎస్ క్యాడరును కాపాడు కుంటూ వస్తూ 2018లో టిఆర్ఎస్ నుంచి పోటీ చేసి నిరంజన్ రెడ్డి ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి పై 51 వేల 685 ఓట్ల బంపర్ మెజారిటీతో మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ ఈసారి వనపర్తి గడ్డ పైన ఆ పార్టీ నుండి ఓటర్లకు,కార్యకర్తలకు చిక్కు ముడి పడింది. టీఆర్ఎస్ క్యాడర్ నుంచి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిలబడితే, కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి మరియు ఎంపీపీ మేఘా రెడ్డి బరిలోకి దిగారు.



చివరికి చిన్నారెడ్డికె టికెట్ దక్కింది. కానీ ఇక్కడే ఓటర్లకు, కార్యకర్తలకు ఒక చిన్న చిక్కు పడింది. నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలలో మంత్రి నిరంజన్ రెడ్డిని ఢీ కొట్టాలంటే కాంగ్రెస్ నుంచి బలమైన నాయకుడు కావాలి అది మెఘా రెడ్డి వల్లే అవుతుందని కొందరు గుస గుసలాడు తున్నారు. చిన్నారెడ్డికి అనుభవ రాజ కీయం చాలా గొప్పదే కావచ్చు కానీ పెద్ద మనసుతో ఒకసారి కొత్తవారికి కూడా అవకాశం ఇస్తే బాగుండు అని మాట్లాడుకుంటున్నారు .కార్యకర్తల. కాంగ్రెస్ పార్టీలో అధికారమే లక్ష్యంగా పావులు కలుపుతూ పార్టీలో కొత్త, పాత నేతల మధ్య వార్ రోజురోజుకూ ముదురుతోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి లీడర్ల నడుమ ఉప్పు, నిప్పు లాంటి పరిస్థితి ఉండడంతో జిల్లాలోని వారి ఫాలోవర్స్ గ్రూపులుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం పోరాడుతున్నారు.

ఎన్నికల సర్వేలు..

పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ పదుల సంఖ్యలో సర్వేలు పుట్టుకొస్తున్నాయి. ఒక్కో సర్వేలో ఒక్కోలా రిజల్ట్ వస్తున్నది. ఓ సర్వే ఓ పార్టీకి అనుకూలంగా, ఇంకో సర్వే ఇంకో పార్టీకి అనుకూలంగా చెబుతున్నది. సర్వే వేరు వేరు ఫలితాలు ప్రకటిస్తూ జనాన్ని గంధగోళానికి గురి చేస్తున్నాయి. ఈ సర్వేలు పార్టీలే సొంతంగా చేస్తున్నాయని పొలిటికల్ సర్కిళ్లలో చర్చ నడుస్తుంది.

రైతులను ఆదుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు

నవతెలంగాణ- వీపనగండ్ల

జూరాల కాలువ ద్వారా చివరి ఆయకట్టు రైతులకు చివరి ఆయక సాగునీరు అందక పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తూము కుంట గ్రామ శివారులో సాగునీరు అందక ఎండిపోయిన పంటలను రైతు సంఘం, వ్యవ సాయ కార్మిక సంఘం బృందం పంటలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మేకల ఆంజ నేయులు మాట్లాడుతూ జూరాల అధికారుల పర్యవేక్షణ లోపం వలన పంటలు ఎండి పోతున్నాయని దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు జూరాల అధికారులు 19వ డిస్ట్రిబ్యూటర్ నుండి గోపాల్ దిన్నె రిజర్వాయర్ వరకు ఉన్న డిస్ట్రిబ్యూటర్లలో ఆయకట్టు రైతుల పంటలకు సాగునీరు అంది సెటర్లు ముయ్యక పోవడం వలన నీరంతా కృష్ణానదిలోకి వృధాగా పోతున్నాయన్నారు. ఆ గేట్లు అధికారులు పర్యవేక్షణ చేసి మూసి నట్లయితే చివరి ఆయకట్టు రైతులకు పుష్కలంగా సాగునీరు అందించవచ్చని అన్నారు. తూకుంట గ్రామంలో రాజు నరసింహ బుడ్డయ్య బుచ్చన్న వెంకటస్వామి దస్తగిరి నిరంజన్ అమ్మ మీనుగ ఎల్లమ్మ నాగ శేషు గోవిందమ్మ పలువురు రైతులు వరి మొక్కజొన్న కంది వేరుశనగ మినుములు పంటలు ఎండిపోవడం ఎండిపోవడం జరిగిందన్నారు. ఉమ్మడి ఉమ్మడి మండలంలోని



మొగిలిపురం, సంపత్ రావు పల్లి, తూముకుంట, సింగవరం, కొండూరు, కృష్ణా నది తీరం వెంబడి ఉన్న వంటలు వేలాది వేలాది ఎకరాలు సాగునీరు అందాకా ఎండిపోవడం జరుగు తుందన్నారు. ఒక్కొక్క రైతు ఎకరాకు 30 వేలు పెట్టుబడి పెట్టి నష్టపోవడం జరుగు తుందన్నారు. జూరాల వ్యవసాయ శాఖ రెవిన్యూ శాఖల సమన్వయ లోపం సమీక్ష సమావేశాలు నిర్వహించ కపోవడం వల్ల రైతులు తీవ్రంగా పంటలు నష్టపోయి అప్పుల పాలు కావడం జరుగు తుందన్నారు. ఇప్పటికైనా జూరాల అధికా రులు కాల్వల వెంబడి తిరిగి వృధాగా పోతున్న కాలువల దగ్గర గేట్లు మూసి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు దించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కృష్ణయ్య గీత కార్మిక సంఘం కార్ నాయకులు రామచంద్ర గౌడ్ సంగినేనిపల్లి గ్రామ సర్పంచ్ మౌలాలి, రైతులు నిరంజన్ వెంకటస్వామి, బుచ్చన్న, రాజు నరసింహ, బుడ్డన్న ,ఈదన్న, వెంకటస్వామి ,నాగ శేషు, దస్తగిరి నిరంజన్ అమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు

నవతెలంగాణ 6
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | నవంబర్ 2, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ బలగాన్ని చూసి బీఆర్ఎస్‌కు మతి పోయింది



ఉప్పునుంతల : కాంగ్రెస్ బలగాన్ని చూసి బీఆర్ఎస్‌కు మతిపోయిందని కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు చింతల శ్రీను అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ గోపాల్‌రెడ్డి పదేపదే ప్రెస్‌మీట్ పెట్టి మా నాయకులపైన అవకులు చివకులు చెయ్యడం కాదు అసలు నీ ఉద్దేశం ఏంటని, ప్రజలలో విశ్వాసం కోల్పోయి నీవు ఓడిపోతామనే భయ్యంతో మా నాయకులపై ఆరోపణ చేయడం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. మీ పార్టీ ప్రజలకు ఇచ్చినహామీలు అమలు చెయ్యని ప్రభుత్వానీ ఎందుకు అమలు చేస్తలేరని, నీలదిసేది పోయి కొంతమంది నీ చెంచాగలతో ప్రెస్‌మీట్ పెట్టి మా నాయకులను తిట్టడం కరెక్ట్ కాదన్నారు. మీ బీఆర్ఎస్ పార్టీలోనీ నాయకులు మీకు గౌరవం ఇవ్వకున్నా మేము పెద్దమనిషివి అని గౌరవం ఇస్తున్నాం. ఆ గౌరవని ఉంచ్చుకోమని సూచించారు. కార్యక్రమంలో చింతలశ్రీను, మడ్డి తిరుపతయ్య, రాంచంద్రయ్య, శేఖర్ గౌడ్, నర్సింహా, కుర్మయ్య, శివ, మహేష్, శ్రీను, భాస్కర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



కొల్లాపూర్ రూరల్ : పెంట్ల వెల్లి మండల పరిధిలోని జటప్రోల్ గ్రామానికి చెందిన జూపల్లి, జగదీశ్వరరావు ప్రధాన అనుచరులు నల్లవాల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య యువ నాయకులు మంగలి శ్రీధర్, యాపట్ల ఖాజా, ఫోటో స్టూడియో పాషా, చాపల విజయ్, మాసూం, అయిజ చరణ్, కొల్కన్ శివ, ఇమ్రాన్, బో య అజాద్ బుధవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు షాబుద్దిన్, సుల్తాన్, గౌతం పాల్గొన్నారు.

4న కెవికెలో కిసాన్ మేళా

బిజినేపల్లి : మండలంలోని పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఈనెల 4న కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు కేవీకే కో-ఆర్డినేటర్ డా.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ మేళాలో నూతన సాంకేతిక పరిజ్ఞానాని వ్యవసాయ అనుబంధ రంగ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఏవిధంగా వినియోగించుకోవాలో రైతులు, శాస్త్రవేత్తల చర్చల ద్వారా తెలుసుకోవచ్చున్నారు. అలాగే యాసంగి వేరుశనగ, వరి, మొక్కజొన్న పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం వంటి అంశాలకు సంబంధిత శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

'ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి'

కొల్లాపూర్ రూరల్ : పెంట్లవెల్లి మండల పరిధిలోని జట్‌ప్రోల్ గ్రామంలో బుధవారం అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు సింగోటం రామన్న, బీసీ సంఘం ప్రెసిడెంట్ యాదన్న గౌడ్ 6న కొల్లాపూర్ పట్టణంలో జరగబోయే బహుజనుల ఆత్మగౌరవ బహిరంగ సభను పెంట్లవెల్లి మండలంలోని అన్ని గ్రామాల నుండి బహుజనులు హాజరు కావాలని కోరారు. అనంతరం కొల్లాపూర్ పట్టణంలో జరగబోయే బహుజనుల ఆత్మగౌరవ సభకు సింగోటం రామన్న, పలువురు బహుజన సామాజిక నాయకులు సభ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సింగోటం రామన్న వ్యక్తిగత కార్యదర్శి శ్రీకాంత్, నాగరాజు, సాయిలాల్, మొహమ్మద్, సత్యం, సందీప్, మూర్తి, సందీప్ యాదవ్, శ్యములు, సామ్సంగ్ అజ్మత్ భాయ్ పాల్గొన్నారు.

బల్మూరుకు చెందిన ఇద్దరికీ పీహెచ్‌డీ





బల్మూరు : మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు పీహెచ్‌డీ సాధించారు. సురేష్‌కుమార్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని సోషల్ వర్క్ విభాగంలో 'ఏ స్టడీ ఆన్ క్వాలిటీ అఫ్ ఎడ్యుకేషన్ ఇన్ గవర్నమెంట్ స్కూల్స్-విత్ స్పెషల్ రిఫరెన్స్ రంగా రెడ్డి డిస్ట్రిక్ట్' 'ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధనపై అధ్యయనం-రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పరిధి' అనే అంశంపై పరిశోధన చేసారు. డాక్టర్ హనా ఆనంద్ రాజ్, అసోసియేట్ ప్రొఫెసర్ (రిటైర్డ్) పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. పరిశోధనా గ్రంథం పరిశీలించి, వైవా పూర్తిచేసి సురేష్ కుమార్‌కు 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' ప్రధానం చేశారు. మరొకరు నందకిషోర్ ఉస్మానియా యూనివర్శిటీ 83వ స్నాతకోత్సవంలో పడాల నంద కిషోర్ అడోబ్ సీఈఓ శాంతను నారాయనన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.రవీందర్, ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్. పి.లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. రాజనీతి శాస్త్రంలో మహబుబ్‌నగర్ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు విధానం పై ప్రొఫెసర్ జాడి ముసలయ్య పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ నందకిషోర్‌కు డాక్టరేట్ ప్రకటించింది.

గ్రామాల రూపురేఖలు మార్చాం

- ప్రచారంలో ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి
- మాదారం గులాబీమయం

నవతెలంగాణ-ఊరుకొండ

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని రూపురేఖలు మార్చామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి అధ్యక్షతన మాదారం గ్రామంలో చేపట్టిన బీఆర్ఎస్ ప్రచారంతో మాదారం గ్రామం గులాబీమయమైంది. మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఎంపీపీ రాధజంగయ్య అధ్యక్షతన చేపట్టిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కురుమ యాదవుల బీరప్ప దేవాలయం వద్ద డోలు వాయిస్తూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత 64ఏళ్లుగా ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూయించిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి నాంది అని ఎమ్మెల్యే అన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని రూపురేఖలు మార్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని గుర్తు చేశారు. కరెంటు కష్టాల కాంగ్రెస్ కావాలా నిరంతర వెలుగుల బీఆర్ఎస్ కావాలా..? అని ఎమ్మెల్యే రైతులను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏళ్లలో ప్రతి గ్రామానికి ట్రాక్టర్ కేటాయిస్తూ, ప్రతిరోజు చెత్తను సేకరిస్తూ, డ్రైనేజీలు, సిసి రోడ్లు ఏర్పాటు చేసి గ్రామాల రూపు రేఖలు మార్చామని తెలిపారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు ఏర్పాటుచేసి అంటువ్యాధులు ప్రబల



కుండా గ్రామాలను కాపాడుకుంటున్నామన్నారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ చీకటి రోజులే పునరావృతం అవుతాయన్నారు. వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అభివృద్ధి సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని భరోసానిచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనించాలని, పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అరుణ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గిరి నాయక్, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి



నవ తెలంగాణ-వంగూరు

మండలస్థాయి అధికారులు ప్రతి ఒక్కరు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేసినట్లయితే మండలం అభివృద్ధి అవుతున్నట్లు తెలుస్తదని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఉష తెలిపారు. బుధవారం రివ్యూ మీటింగ్‌కు హాజరై మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా ప్రజలకు అందే విధంగా దావకానను తీర్చిదిద్దా లన్నారు. మండల అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించినట్లయితే మండలం అభివృద్ధి చెంది ముందంజలో ఉంటుందన్నారు. డిపిఓ, డిఎల్పిఓ ప్రతి మండలాన్ని పరివేక్షణ తప్పకుండా ఉండాలని వారికి సూచించారు. కార్యక్రమంలో డిపిఓ కృష్ణ డిఎల్‌పిఓ పండరినాథ్ ఎంపీడీవో విజయభాస్కర్ ఎంపిఓ కృష్ణయ్య ఉన్నారు.

ప్రయాణికులను కాపాడిన రామస్వామి సన్మానం



బిజినేపల్లి : ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా సమయస్ఫూర్తిగా బస్సును నిలిపిన గంగారం గ్రామానికి చెందిన రామస్వామిని గ్రామ సర్పంచ్ గుండ్లపల్లి శేఖర్‌రెడ్డి, గ్రామస్తులు బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. నాగర్ కర్నూల్ నుంచి వనపర్తి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఊయ్యలవాడ సమీపంలోకి రాగనే మంగళవారం బస్సు డ్రైవర్ లక్ష్మణ్‌కు పిట్స్ రావడంతో పక్కనే నిలబడి ఉన్న రామస్వామి అప్రమత్తంగా వ్యవహరించి ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా బ్రేక్‌లు వేసి బస్సును రోడ్డు పక్కకు నిలిపివేశాడు. దీనితో బస్సులో ప్రయాణిస్తున్న 30మంది ఎలాంటి ప్రమాదం జరకుండా చాకచక్యంగా బస్సును ఆపిన రామస్వామిని అభినందించారు.

కాంగ్రెస్‌కు తండాల మద్దతు



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని దేవదారి కుంట తండాలు బుధవారం ఏకామై వంశీకృష్ణకు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్న అనంతరం. వలస వాది ఒద్దు, స్థానికుడే ముద్దు అంటూ తండాలలో బీఆర్ఎస్ పార్టీ జాడ గల్లంతు దేవదారి కుంటలో 60మంది పైగా ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు, మండల కేంద్రానికి చెందిన 20మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక నాయకుడు డా.వంశీకృష్ణ మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు పార్టీ కండువాలు కప్పుతూ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల



అధ్యక్షులు కట్ట, అనంత రెడ్డి, ఎంపిపి అరుణ నర్సింహా రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకులు సినియర్ న్యాయవాది రాజేందర్, మండల ఇంచార్జి శేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని కుడికిల్ల, అంకిరావుపల్లి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం కొల్లాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలో గౌరారం తండాలో డాక్టర్ రాజేష్ అన్న నివాసంలో బిజినపల్లి మండలం గౌరారం తండా చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్‌లు రవి నాయక్, పాండు నాయక్, యువకులు 30మంది బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. కూచుకుల్లా రాజేష్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బైక్ ర్యాలీ



తాడూరు : మర్రన్న ఆత్మీయ యువ సమ్మేళనానికి బయలు దేరిన తాడూరు మండల యువత సందర్భంగా యూత్ అధ్యక్షులు మాదారం గౌరీ కుమార్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు యార రమేష్ మాట్లాడుతూ యువత రాకీయలోకి రావలని బీఆర్ఎస్ యువతకు అవకాశం ఇస్తుదన్నారు. అందుకే వెలమ పంచ్ హల్ దగ్గర ఓపెన్ ప్లేస్‌లో నిరహిచిన సభకు తాడూర్ బీఆర్ఎస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోళ్లరమేష్, శరభైయ్య, చింత సత్తి, ఎరోల రాజు, పరశురామ్, జంగయ్య, తదితరులు పాలొగొన్నారు

గోరిటలో గడప గడపకు బీఎస్పీ

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల పరిధిలోని గోరిట గ్రామంలో బుధవారం డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గడప గడపకు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్పీ ఎన్నికల మేనిఫోస్టోలో మొదటి 10గ్యారంటీ పథకాలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకుంటామన్నారు. బీఎస్పీ పార్టీ గుర్తుకు ఓటు వేసి నాగర్‌కర్నూల్ గడ్డపై ఏనుగు గుర్తును అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో



బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బండి పృథ్వీరాజు, హర్ష ముదిరాజు, కళ్యాణ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల పరుష రాములు, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ బర్లరాజు, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రామకృష్ణ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ సభకు తరలిన నాయకులు



వెల్దండ : కల్వకుర్తి పట్టణంలో నిర్వహిం చిన మాజీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ సభకు వెల్దండ మండల కేంద్రం నుంచి నాయకులు తరలివెళ్లారు. మోతిలాల్ నాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి, పర్వత్ రెడ్డి, జీయగుడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, జోగయ్య, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, అలీ, రాజుయాదవ్, మల్లేష్‌యాదవ్, పురుషోత్తం, శ్రీను పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
వనపర్తి
గురువారం | నవంబర్ 2, 2023 | www.navatelangana.com

నేడు నిరంజన్ రెడ్డి వివిధ వార్డులలో ప్రచారం

నవతెలంగాణ- వనపర్తి రూరల్
వనపర్తిలో గురువారం ఆపద్ధర్మ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పట్టణంలోని వర్తక వ్యాపారులు పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ఉన్నటువంటి దుకాణ దారులను కలిసి నియోజకవర్గంలో జరిగినటు వంటి అభివృద్ధి పనులను వివరించడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ పట్టణ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్మర్ రమేష్ గౌడ్ తెలిపారు. ఈ ప్రచారం అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్సు డిపో రోడ్డు కొత్త బస్టాండ్ రామాలయం మర్రి కుంట వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రచారం ఉదయం 9:30 నుంచి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ,మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ , కౌన్సిలర్ , సభ్యులు మాజీ కౌన్సిలర్లు గ్రంథాలయం చైర్మన్లు , గొర్రెల కాపుల సంఘం జిల్లా అధ్యక్షులు, డైరెక్టర్లు , మార్కెట్ కమిటీ చైర్మన్ , డైరెక్టర్లు , సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు , రైతు సమితి అధ్యక్షులు , మార్క్ ఫెడ్ డైరెక్టర్లు , వర్క్స్ కమిటీ మెంబర్లు , వర్తక అధ్యక్షులు , పట్టణ పార్టీ అధ్యక్షులు , కార్యవర్గం పార్టీ అనుబంధ సంఘాలు ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనార్టీ మహిళ , యువత, రైతు , కార్మిక , ఆర్యవైశ్య, సోషల్ మీడియా , ఉద్యమకారులు , కళాకారులు పట్టణంలోని 33 వార్డుల అధ్యక్షులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ పరీక్షల ఫలితాలు

వనపర్తి రూరల్ : టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ లోయర్ గ్రేడ్ పరీక్షలు 2023 ఆగస్టులో హైదరాబాద్ హనుమకొండ నిజామాబాద్ నల్గొండ కరీంనగర్ జిల్లాల్లో నిర్వహించిన పరీక్షల ఫలితాల మెమోలను ఆన్‌లైన్‌లో www.bsc.telangana.gov.inలో పొందుపరి చినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి నరహరి తెలిపారు. అభ్యర్థులు వారి వారి సర్టిఫికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బి.శ్రీనివాసులు

పెద్దకొత్తపల్లి : హైదరాబాద్ మహానగరంలో ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభల సందర్భంగా ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిజ్జ శ్రీనివాసులు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈనెల 29,30తేదీలలో హైదరాబాదులో నిర్వహించిన ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలలో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిజ్జ శ్రీనివాసులు మాట్లాడుతూ తన నియామకం పట్ల రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞత తెలుపుతూ రాష్ట్ర మహాసభల ప్రోత్సాహంతో జిల్లాలో మరిన్ని పోరాటాలు నిర్మించి ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ఏఐవైఎఫ్ బలమైన శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తానని యువజన సమస్యల కోసం నిరంతరం ఉద్యమాలను నిర్వహిస్తానని తెలిపారు. ఏఐవైఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు మారేడు శివశంకర్, బాలపీర్, శ్రీనివాసులు అంజనేయులు ఎన్నిక పట్ల ఆనందం చేశారు.

కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

బిజినేపల్లి : మండలంలోని లింగసానిపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి భార్య డాక్టర్ సరిత కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఇంటింటికి తిరుగుతూ మహిళలకు వివరించారు. వారి వెంట ఎంపీటీసీ చట్టముని సోములమ్మ, మాజీ సర్పంచ్ కవిత రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి తిరుపతయ్య, నరేందర్ గౌడ్, వెంకటరెడ్డి వార్డు నెంబర్ నిరంజన్, వైస్ ప్రెసిడెంట్ కావా లి గోపాల్, వాడు నెంబర్ పారేశా, గ్రామ మహిళా అధ్యక్షురాలు గాయత్రి, చెన్నయ్య, మన్యం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బెటాలియన్ ఫోర్స్ కవాతు

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో బుధవారం రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండేందుకు శాంతి భద్రతల పరిరక్షణకు అమర చింత పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాన వీధుల గుండా బెటాలియన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమర చింత ఎస్సై జగన్ మోహన్, సిబ్బంది, బెటాలియన్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



రేవల్లి : కుటుంబ సమస్యలతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన రేవల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఎద్దుల లక్ష్మయ్య(53) తన పొలం దగ్గర ఉన్న చింత చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు తన పెద్ద కూతురికి ఫోన్ చేసి మీ అమ్మ, మీ పిల్లలు, మీరు జాగ్రత్త ఉండండి, నేను మిమ్మల్ని విడిచి వెళుతున్నానని చెప్పి ఫోన్ కట్ చేసి స్విచ్ ఆఫ్ చేశాడు. ఫోన్ చేసిన సమయం ఉదయం 3:40గంటలకి కాల్ చేసి మాట్లాడారని పెద్ద కూతురు ముత్యాలు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చెయ్యగా, మృతదేహాన్ని వనపర్తి మార్చురీకి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై శివకుమార్ తెలిపారు. ఎద్దుల లక్ష్మయ్యకి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఎద్దుల లక్ష్మయ్య మృతి చెందడంతో ఆ ముగ్గురు పిల్లల రోధనలు చుట్టుపక్కనున్న వారందరిని కంటతడిపెట్టించాయి.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణంలో బుధవారం 3,5,6,7, వార్డులలో ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు నందు చైర్మన్ గాయత్రి రవికుమార్, రమేష్, ఆకుల కురుమూర్తి ,దావీదు రాజు, రామకృష్ణ, ఐదో వార్డులో కౌన్సిలర్ పోషన్న, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, పట్టణ జానకి రాములు, దండు శ్రీనివాసులు, కర్రే శ్రీను, అనిల్ కుమార్ గౌడ్ , అనిల్, ఆరో వార్డులో మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, నరసింహ ,వాసు ,జగదీష్, భరత్ ,నవీన్ , ఏడో వార్డు లో రియాజ్ అలీ ,శ్రీనివాసులు, కొత్త బోయ శేఖర్, రవీందర్, జగదీష్ పాల్గొన్నారు.

మొసలి కలకలం



ఆత్మకూరు : అమరచింత పట్టణ శివారులోని పెద్ద చెరు వు సమీపంలో కరెంట్ ఆఫీస్ దగ్గర బుధవారం తెల్లవారుజామున పామ్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి రోడ్డుపై వెళ్తుండగా రోడ్డు పక్కన మొసలి ఉన్నది. అట్టి మొసలిని గమనించిన రాజు గ్రామస్తులకు, స్థానిక లకు తెలియజేయగా యువకులు వచ్చి బంధించి కరెంటు స్తంభానికి కట్టేశారు. విషయం తెలుసుకున్న వనపర్తికి చెందిన సాగర్ స్నేక్ సొసైటీ వారు వచ్చి మొసలిని పట్టుకొని జూరాల ప్రాజెక్టులో వదిలి వెళ్తామని తీసుకువెళ్లారు. దీనితో భయాందోళనతో ఉన్న స్థానికులు ఊపిరిపించుకున్నారు.

ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బీఎస్పీ



నవతెలంగాణ-వనపర్తి రూరల్
బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జై భీమ్ స్వచ్ఛంద సేవా సంస్థ హాల్లో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి నాగనమోని చెన్నా రాములు ముదిరాజ్ మాట్లాడుతూ బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించిన బహుజన భరోసా ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు . విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో కలిగే 10 రకాల ప్రయోజనాలను అందరికీ తెలియజేయాలని అన్నారు. బీఎస్పీ అభ్యర్థి నాగనముని చెన్నా రాములు ముదిరాజ్ భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ములగర తిరుమలేష్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఈ సారి నీలి జెండా ఎగరవేయాలని, బీసీ బిడ్డ చెన్న రాములు ముదిరాజ్ గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గడ్డం మహేష్ , జిల్లా కార్యదర్శి బహుజన రమేష్ , అసెంబ్లీ కార్యదర్శి కుంటి మధు , వనపర్తి మండలాధ్యక్షులు దండు రాజు , గణపురం మండలాధ్యక్షుడు ములగల రమేష్, డాక్టర్ భగవంతు , శివ, నితీష్ , కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ 'ఇంటింటి ప్రచారం

రేవల్లి : ఏదుల మండలంలో ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు, జిల్లా కార్యదర్శి ఎల్లస్వామి బుధవారం గడపగడపకు తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో పదివేల కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేసిన రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వెంకటయ్య, ఏదుల గ్రామ నాయకులు సుధాకర్, రాము, శ్రీకాంత్, బీ.ఎల్లస్వామి, ఆశీర్వాద్, తరుణ్, నాగరాజ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఘనంగా వాకిటీ శ్రీహరి జన్మదినం

నవతెలంగాణ- ఆత్మకూరు
ఆత్మకూరు పట్టణంలో మక్తల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థిగా నిలబడిన వాకిటి శ్రీహరి జన్మదినం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గ యువజన నాయకులు తులసిరాజు, నాయకులు మధు, షబ్బీర్, ప్రహ్లాద్ ,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

'కార్పొరేషన్‌లోన్ల ద్వారా ముందుకు తీసుకెళ్తాం'



వంగూరు : ముస్లిం సోదరులను రాజకీయంగా, ఆర్థికంగా ఎదగనివ్వాలని ఇంతియాజ్ ఇషాక్ మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ అన్నారు. బుధవారం మండల సమీపంలోని వైవి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ముస్లిం ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత పాలకులు 50ఏళ్ళ ప్రభుత్వాలను నడిపించినప్పటికీ మైనార్టీలకు మాత్రం ఎలాంటి అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవన్నారు. మైనార్టీ సోదరులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి నా వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు హమీ ద్ మండల కో ఆప్షన్ సభ్యులు సాధిక్, చారగొండ మండల కో ఆప్షన్ సభ్యులు సలీం, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, లాలు యాదవ్, అంకు సురేందర్, మైనార్టీ సోదరులు గౌస్, అజీజ్ ఫయాజిన్, సద్దాం, జానీ, నయూమ్, తదితరులు పాల్గొన్నారు

గడువు పొడిగింపు

వనపర్తి రూరల్ : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ స్కీమ్ ఎన్ఎంఎంఎస్ ఎనిమిదో తరగతి చదువుతున్న 2023-24 విద్యార్థులు ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించుటకు చివరి తేదీ 7.11. 2023 వరకు పొడిగించడం జరిగిందని డీఈఓ నరహరి తెలిపారు. మిగతా వివరాలకు http//bsc.telangana.gov.i నందు లాగిన్ కావాలని తెలిపారు.

బీసీ సీఎం-బీజేపీ నినాదం

- అసెంబ్లీ ఇంచార్జ్ దిలీపాచారి



నవతెలంగాణ-తిమ్మాజిపేట
తిమ్మాజిపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ దిలీపచారి పాల్గొని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లి వారికి అర్థమయ్యే విధంగా వివరించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ఎండగట్టాలని అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో అక్రమాలు అన్యాయాలు చేస్తున్న మర్రి జనార్దన్ రెడ్డిని గద్దె దించాలని ఆదేవిధంగా అవకాశవాది అయిన కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుళ్ళ రాజేశ్వర్ రెడ్డిని వాళ్ల పార్టీ చెప్పిన హామీలను ఎక్కడ అమలు చేశారో అడగాలని ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలని పిలుపునిచ్చారు.ఎల్లప్పుడూ సామాన్య ప్రజలకు అండగా ఉంటూ నీతిగా నిజాయితీగా పోరాడేది కేవలం భారతీయ జనతా పార్టీ అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సింహభాగం బీసీలకే మంత్రి పదవులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధిక సీట్లు బీసీలకే కేటాయించి బీసీ సీఎం చేస్తామని అమిత్ షా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలో లేనప్పటికీ ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. బీజేపీ చేస్తున్న అభివృద్ధి పథకాలను గ్రామాల్లోకి వెళ్లి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా రాష్ట్రంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యశ్వంత్ జనరల్ సెక్రటరీ నారాయణ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, దోమ తిరుపతిరెడ్డి బాల్ రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

• నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్



కోస్గి : సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. బుధవారం కోస్గి పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు స్టేషన్లో 5 ఇంప్లిమెంటేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.పెండింగ్ కేసులకు సంబంధించి వివరాలను తెలుసుకొని న్యాయ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కేసులను క్లియర్ చేయాలని సూచించారు. పోలీసు స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులు పెండిగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. స్టేషన్లో సీసీ కెమెరాల పని తీరు, పరిధిలోని ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది పనిచేయాలని, ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ గొడవలు సృష్టించే వారి పై నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం అంతర్ జిల్లా సంపల్లి చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తన నియమ నిబంధనలు ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటర్లను ప్రలోభానికి గురి చేసే అక్రమ నగదు, మద్యం, బంగారం తదితర విలువైన వస్తువులు రవాణా జరగకుండా చెక్పోస్టుల వద్ద భద్రత పెంచలని, చెక్ పోస్ట దగ్గర వచ్చే పోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐ జనార్ధన్, ఎస్ఐలు సురేష్, శ్రీనివాసులు ఉన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు

• కలెక్టర్ పీ. ఉదయ్ కుమార్



కందనూలు : విద్యార్థినులు స్వీయ రక్షణతో పాటు, కష్టపడి చదివితే సమాజంలో గుర్తింపు వస్తుందని కలెక్టర్ పీ. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బాలికల బాల సదన్‌ను కలెక్టర్ ఉదయ్ కుమార్ సందర్శించారు. గతంలో కలెక్టర్ సందర్శించిన బాలసదన్‌లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని విద్యార్థులకు నూతనంగా ఏర్పాటు చేసిన మౌలిక వసతు లను కలెక్టర్ పరిశీలించారు. బాలసదన్‌లో చదువుతున్న ఆర్ఫన్, సెమీ ఆర్ఫన్ 43 మంది విద్యార్థినుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. బాల సదనలో చదువుతున్న బాలికలకు ఆధార్, కుల, ఆర్థిక ధ్రువ పత్రాలను అందించాలని అచ్చంపేట ఆర్డీవోను ఆదేశించారు. అమ్మాయిలు చేపట్టిన స్వీయ రక్షణ కార్యక్రమాలను వీక్షించారు. విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆ తర్వాత వారికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల సదన్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువుకొని, సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులను, రోజువారి మెనూను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మి, అచ్చంపేట ఆర్డిఓ గోపిరామ్, సీడబ్ల్యూసీ లక్ష్మణరావు, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలం, అచ్చంపేట సీడీపీఓ దమయంతి, సఖి కోఆర్డినేటర్ సునీత, బాలసదన్ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి, ఉమెన్ హబ్ కో-ఆర్డినేటర్ శ్వేత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని.. పరామర్శించిన రాహుల్‌గాంధీ

కల్వకుర్తి : మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన కుమ్మరి చంద్రయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాహుల్‌గాంధీ షెడ్యూల్లో ఈ పర్యటన లేకున్నప్పటికీ స్థానిక నాయకులతో కలిసి గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి ఇం ట్లోనే భోజనం చేశారు. రాహుల్ గాంధీ జిల్లెల్ల గ్రామానికి రావ డంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు కాబోయే ప్రధానమంత్రి మా ఊరికి వచ్చిండు అంటూ గ్రామ ప్రజలు మాట్లాడుకోవడం కని పించింది. దాదాపు అరగంటపాటు గ్రామంలో ఉండి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంబడి మాణిక్రావు టాక్రే, రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీచంద్ రెడ్డి ఉన్నారు.

పాలస్తీనపై దాడులు ఆపాలి : సీఐటీయూ



మల్దకల్ : పాలాస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు ఆపాలని, పాలస్తీనా ప్రజలకు రక్షణ కల్పించాలని దేశవ్యాప్తంగా సంఘీభావ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీఐటీయూ కార్మిక సంఘం, ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేప ట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి పాల స్తీనా గాజా ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకొని ఇజ్రా యిల్ యుద్ధం పేరుతో భీకర దాడులకు పాల్పడు తుందని, దీంతో దాదాపు 9,000 వేల మంది అమాయక, సామాన్య ప్రజలు మృతి చెందారని,22 వేలకు పైగా క్షత గాత్రులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహా మాట్లాడుతూఇజ్రాయిల్ యుద్ధం ఆపేందుకు సిద్ధంగా లేదని, దీనికి కార ణం సామ్రాజ్యవాద దేశాలు అమెరికా ప్రోత్బలంతో అక్కడ ప్రజలను అణిచి వేయడానికి కంకణం కట్టుకుందని అన్నారు. దీన్ని యావత్‌ప్రజానీకం వ్యతిరేకించాలని ఆకాంక్షిం చారు. 120 దేశాలు పాలస్తీ నా కు సంఘీభావంగా ఓటు వేయడం జరిగిం దని ఇప్పటికైనా యుద్ధం ఆపి అక్కడ శాంతిని నెలకొ ల్పా లని, లేకు ంటే రాబోయే రోజుల్లో ఇజ్రాయిల్ దేశం ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కార్యక్ర మంలో సీఐటీయూ మండల కార్యదర్శి గం గన్న, నాయకులు సామెల్, కరేపా, వీరేషు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయం

• ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



వెల్దండ : రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వెల్దండ గ్రామ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు చొకన్న పల్లి శ్రీనివాస్ రెడ్డి , నిరంజన్ , వెంక టయ్య, మల్లయ్య , రంగయ్య, ఆనంద్, నిరంజన్ , శేఖర్ , దేవే ందర్, శివ, రాము, సర్పంచ్‌లు వెంకటేశ్వర రావు, అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్ ఎంపీ టీసీ గుత్తి వెంకటయ్య, సీనియర్ నాయకులు జైపాల్ నాయక్, గోపాల్ నాయక్ , నాగులు నాయక్,రమేష్ ముదిరాజ్, శ్రీను , తానేశ్ యాదవ్ ,రవి గౌడ్,రాజు ,భాస్కర్ , కృష్ణయ్య , సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

తండాలపై ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక దాడులు

• **870 కేజీల నల్ల బెల్లం స్వాధీనం**
• **1940 లీటర్ల బెల్లంపాకం ధ్వంసం**

పెద్దకొత్తపల్లి : మండలంలోని మారేడు మాన్ దిన్నె , చంద్ర బండ తండాలలో బుధవారం నాగర్‌కర్నూల్ డీటీఎఫ్, కొల్లాపూర్ ఎక్సైజ్ సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ సీఐ ఏడుకొండలు మాట్లాడుతూ ఈ దాడులలో 870 కేజీల నల్ల బెల్లాన్ని, 6 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, 1940 లీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసం చేసి ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. సారా తయారీ కోసం వాడే వస్తువులను అమ్మిన, వాటిని కొన్న, నాటు సారాను అమ్మిన, తయారు చేసిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారిని శిక్షకు గురి చేస్తామని హెచ్చరించారు. ఈ దాడులలో డీటీఎఫ్ నాగర్ కర్నూల్ సీఐ పరమేష్ గౌడ్, సాయి రవి, అరుణ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఇంటింటికీ సంక్షేమం.. ప్రతిఒక్కరి ముఖంలో సంతోషం

• ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు



అచ్చంపేట రూరల్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమం అందుతుందని, ప్రతి ఒక్కరి ముఖంలో సంతోషం విరజిల్లుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని టీచర్స్ కాలనీలో తన నివాసంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. నవంబర్ 5న హైదరాబాదులో నిర్వహించే హైదరాబాదులో అచ్చంపేట" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అచ్చంపేట ప్రాంతానికి చెందిన ఓటర్ మహాశయులను పెద్దఎత్తున నాగోల్ లోని అనంతుల రామ్ రెడ్డి గార్డెన్ లో ఉదయం 10:00 గంటలకు నిర్వహించే సమావేశానికి అధిక సంఖ్యలో తీసుకు రావాలని పిలుపునిచ్చారు. దేశంలోని ఇతర రాష్ట్రాలలో జరగని అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ రాష్ట్రంలోనే సాధ్యమైందని, సీఎం కేసీఆర్ సురక్షితమైన పాలన రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రతిపక్ష గుండాలు భయభ్రాంతులకు గురిచేసిన వారికి సరైన సమయంలో ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. అచ్చంపేట ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడి ప్రాంత వాసుల వలసలను నివారించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అచ్చంపేటలో 30 సంవత్సరాల వరకు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి బలుస అరుణ, ఎంపీపీ శాంతభాయి లోక్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పర్వతాలు ముదిరాజ్, ఆయా మండలాల పార్టీ జెడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని ర్యాలంపాడు చెక్ పోస్ట్ వద్ద మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మండలంలోని జిల్లెలపాడు గ్రామానికి చెందిన మద్దిలేటి ద్విచక్ర వాహనంపై తన బెల్ట్ షాపులో విక్రయించేందుకు మద్యం సీసాలను తరలిస్తుండగా పట్టుబడినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. 17.28 లీటర్ల మద్యం సీసాలను, ఒక ద్విచక్ర వాహనంను సీజ్ చేశామని, మద్యం విలువ దాదాపు రూ. 44వేల 831 రూపాయల ఉంటుందని, మద్యం తరలిస్తూ పట్టుబడిన నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

